## దళితుల అభివృద్ధి చంద్రబాబునాయుడుతోనే సాధ్యం

### - తెదేపా నగర ప్రధాన కార్యదర్శి జలతోటి జయకుమార్

కడప వైద్యవిభాగం, మార్చి 21, ప్రభాతవార్త:



వైసీపీ ప్రభుత్వంలో దళితులకు రక్షణ లేకుండా పోయిందని వారిపై అక్రమ కేసులు బనాయించడం వారి ఆస్తులను కొల్లగొట్టడం దళితుల భూములను కబ్జా చేయడం వైసీపీ ప్రభుత్వంలోని నాయకులకు వెన్నతో పెట్టిన విద్య అని తెదేపానగర ప్రధాన కార్యదర్శిజలతోటి జయకుమార్ అన్నారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ దళితుల అభివృద్ధి చంద్రబాబునాయుడుతోనే సాధ్యమని పేర్కొన్నారు. వచ్చే ఎన్నికల్లో చంద్రబాబు సీఎం కావాలని ఆయన ఆకాంక్షించారు. తెదేపా ప్రభుత్వంలో దళితులకు రక్షణ ఉంటుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్వర్ణ సుబ్బరాయుడు, స్వర్ణ సుకుమార్, స్వర్ణ కమల్ తదితరులు పాల్గొన్నారు.

## అప్పాయపల్లెలో హోమియోపతి వైద్యశిబిరం

కమలాపురం, మార్చి 21, ప్రభాతవార్త:



కమలాపురం నగర పంచాయతీలోని అప్పాయపల్లె ఎలిమెంటరీ స్కూళ్లో అలాగే ప్రాథమిక పాఠశాల, ఉర్దూ పాఠశాలలో డాక్టర్ షాకీర్ హుసేన్ ఆధ్వర్యంలో గురువారం హోమియోపతివైద్యశిబిరంనిర్వహించారు..ఈ కార్యక్రమం లో పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కొత్త కమిషనర్‌ను నియమించాలని వినతి

కమలాపురం, మార్చి 21, ప్రభాతవార్త:



కమలాపురం నగర పంచాయతీ పరిధిలో ఉన్న ప్రస్తుత మున్సిపల్ కమిషనర్ అధికార పార్టీకి తొత్తుగా వ్యవహరిస్తున్నారని ఆయన్ను తొలగించి కొత్త కమిషనర్‌ను ఏర్పాటు చేయాలని 12వ వార్డు కౌన్సిలర్ బాబుల్, మహ్మద్ రఫీ, షేక్ రెహానాలు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు రాష్ట్ర ఎన్నికల కమిషనర్‌కుకు వినతిపత్రం సమర్పించడం జరిగిందన్నారు.

## టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శిగా ఎన్నికైన ప్రసాద్‌బాబు

గాలివీడు, మార్చి 21(ప్రభాతవార్త):



తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక నూతన కార్యదర్శిగా ఎంపికైన సుగవాసి ప్రసాద్‌బాబుకు గాలివీడు టీడీపీ యువ నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. గురువారంసుగవాసికార్యాలయంలో పలువురు టీడీపీ యువ నాయకులు పుష్పగుచ్ఛాలు అందించి ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రజాక్షేత్రంలో అనునిత్యం ప్రజా సమస్యలపై అలుపెరగని పోరాటం చేస్తున్న ప్రజానాయకుడు ప్రసాద్‌బాబు భవిష్యత్తులో మరిన్ని పదవులు అలంకరించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలోకొంగవెంకటేశ్వర్లు, గుడుపల్లి కరుణాకర్‌రెడ్డి, గాండ్లపల్లి శివ, మండెం శివశంకర్, పసుపులేటి సత్యనారాయణ, మురుగునాగేశ్వర్‌నాయుడు, నరసింహానాయుడు, దేవపట్ల జనార్ధన్, రామాంజులు నాయుడు, అన్నమయ్య జిల్లా బీసీ సంఘం అధ్యక్షులు మల్లిఖార్జున తదితరులు పాల్గొన్నారు.

## రామాలయానికి 18 అడుగుల గేటు వితరణ

గాలివీడు, మార్చి 21(ప్రభాతవార్త):



మండల కేంద్రంలోని అన్నమయ్య కూడలి దగ్గర వెలసిన పురాతన శ్రీ రామాలయానికి నడింపల్లె వాసులు ఉత్తర ముఖ ద్వారానికి సరిపడా 18 అడుగుల గేటు చేయించి ఆలయ కమిటీ సభ్యుల సమక్షంలో బిగించడం జరిగింది. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు నడింపల్లె వాసులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా నడింపల్లి వాసులు మాట్లాడుతూ గతంలో కూడా బ్రాహ్మణవీధి శ్రీ వేంకటేశ్వరస్వామి వారి ఆలయంలో లక్ష రూపాయలు వెచ్చించి గేట్లు చేయించడం జరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నడింపల్లి వాసులు ఆలయ కమిటీ సభ్యులతో పాటుగా కొంగా రామ్మూర్తి, యద్దయ్య, ఆవుల నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమ పరిపాలన సీఎం జగనన్నతోనే సాధ్యం

వేంపల్లె, మార్చి 21, ప్రభాతవార్త :



ప్రజా సంక్షేమ పరిపాలన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే సాధ్యమని ఏపీ సివిల్ సప్లైస్ డైరెక్టరు ఎస్.షబ్బీర్ వలి, ఆరో ఎంపీటీసీ సభ్యుడు ఎం.హబీబుల్లా, వార్డుమెంబరుసురేంద్ర, ప్రభాకర్‌రెడ్డి, వైఎస్ఆర్‌సీపీయువనాయకులుసమీర్, మదార్‌షావలి, నాయబ్‌లోకేష్, పండు, సుబ్బరాయుడు, తదితరులు పేర్కొన్నారు. వేంపల్లె పట్టణంలో గురువారం ఇంటింటికి వైఎస్ఆర్‌సీపీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ఇంటింటికి వెళ్లి ప్రజలతో మాట్లాడారు. వైఎస్ఆర్‌సీపీ అధికారంలోకి వచ్చాక అందించిన సంక్షేమ పథకాలతో పాటు పులివెందుల నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధిని వివరించారు.

## యథేచ్ఛగా విద్యాహక్కు చట్టం ఉల్లంఘన

కడప ఎడ్యుకేషన్, మార్చి 21, ప్రభాతవార్త:



పాఠశాల విద్యా హక్కు చట్ట నిబంధనలకు విరుద్ధంగా జూన్‌లో ప్రారంభమయ్యే పాఠశాలలకు ముందస్తుగానే అక్రమంగా ప్రతిభా పరీక్షలు కడప నగరంలోని జగతి ఇంటర్నేషనల్ పాఠశాల, ప్రొద్దుటూరు పట్టణంలోని శ్రీచక్ర పాఠశాలలో నిర్వహిస్తున్నారని పరిశీలించి ఆయా పాఠశాలలపై క్రమశిక్షణా చర్యలు చేపట్టాలని కోరుతూ గురువారం జిల్లా విద్యాశాఖాధికారి డీఈవో ఛాంబర్‌లో డీఈవో అనురాధకు పీడీఎస్‌యూ నాయకులు వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ జిల్లా కార్యదర్శి శ్రీనాథ్ యాదవ్, ఏఐవైఎఫ్‌యూ జిల్లా కార్యదర్శి శ్రీనాథ్ యాదవ్, ఏఐవైఎల్ రాయలసీమ ఇన్‌ఛార్జి ఓబయ్య, పీడీఎస్‌యూ నగర నాయకులు మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

## నారా భువనేశ్వరికి ఘన స్వాగతం పలికిన

## ముక్కా రూపానందరెడ్డి కుటుంబ సభ్యులు

ఓబులవారిపల్లె, మార్చి 21, ప్రభాతవార్త:



జాతీయ తెదేపా మాజీ సీఎం నారా చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువ నేశ్వరి రైల్వే కోడూరు నియోజ కవర్గంలోని కోడూరు ఓబులవారి పల్లి మండలం ముక్కావారిపల్లె శ్రీ అభయాంజ నేయస్వామి ఆవరణంలో కడప-చెన్నై ప్రధాన రహదారి పక్కన ఏర్పాటు చేసిన టీడీపీ కూటమి సభ్యుల సభకు నారా భువనేశ్వరి రావడంతో ప్రజలు ఘనస్వాగతం పలికారు. ముందుగా రైల్వేకోడూరు టీడీపీ ఇన్‌ఛార్జి ముక్కా రూపానందరెడ్డి ఆయన సతీమణి వరలక్ష్మమ్మ ఆయన కుమారుడు సాయి వికాస్‌రెడ్డిలు ఘన స్వాగతం పలికి ఆమెకు పుష్పగుచ్ఛం అందించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ నారా చంద్రబాబునాయుడు ఎటువంటి కేంద్రం నిధులు ఇవ్వకపోయినా విడిపోయిన రాష్ట్రాన్ని అభివృద్ధి చేసేందుకు కృషి చేశారని కొనియాడారు. తప్పుడు కేసులు బనాయించి జైలుకు పంపించి ఎన్నో ఇబ్బందులకు గురి చేశారని రాష్ట్ర ప్రభుత్వాన్ని తీవ్రంగా విమర్శించారు. కూటమి సభ్యులు వచ్చే ఎన్నికల్లో తెదేపా గెలుపునకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐదు మండలాల నాయకులు, టీడీపీ నాయకులు, జనసేన నాయకులు, బీజేపీ నాయకులు, టీడీపీ సీనియర్ నాయకులు వాసుదేవరెడ్డి, శంకర్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, విశ్వేశ్వర్‌నాయుడు, గజేంద్ర నాయుడు, జనార్ధన్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## పుట్టా సమక్షంలో 20కుటుంబాలు టిడిపిలో చేరిక,

మైదుకూరు మార్చి 21,ప్రభాతవార్త :





మండల పరిధిలోని లెక్కలవారిపల్లె పంచాయతీ గంజికుంట గ్రామానికి చెందిననరసింహులు, మహేష్,వెంకట రమణ,రాములతో పాటు మరో 20కుటుంబాలు మైదుకూరు నియోజకవర్గ టిడిపి అభ్యర్థి పుట్టాసుధాకర్ యాదవ్ సమక్షంలో టిడిపికండువ కప్పుకున్నారు. ఈ కార్యక్రమంలో లెక్కలవారిపల్లె సర్పంచు జయభారత్ రెడ్డి, గంజికుంట స్వామి, మధు తదితర టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఫార్మసీ విధ్యార్ధులకు ఐటీ రంగంలో కూడ ఉద్యోగ అవకాశాలు

రాజంపేట అర్బన్, మార్చి 21, ప్రభాతవార్త:



ఫార్మసీ విద్యను అభ్యసించే విధ్యార్ధులకు ఐటీ రంగంలో కూడ ఉద్యోగ అవకాశాలు పుష్కలంగా ఉన్నాయని ఎరివిన కంపెనీ ప్రతినిధి ఎం.శిరీష తెలిపారు. స్థానిక అన్నమాచార్యఫార్మసీ కళాశాలలో పూర్వ విధ్యార్ధిని అయిన ఎం.శిరీష ప్రస్తుతం విద్యను ఆశిస్తున్న బి ఫార్మసీ విధ్యార్ధులకు తాను సేవలందిస్తున్న సైంటిఫిక్ ఎరివిన కంపెనీలో ఉన్న ఉద్యోగ వృత్తిపై చేయవలసిన పనులపై విధ్యార్ధికి పొందవలసిననైపుణ్యంపై అవగాహణ కల్పించారు. పొందే జీతమే, ఇన్సెంటివ్స్ ప్రతి సంవత్సరము పొందు ఇంక్రీమెంట్స్ మొదలగు విశయాలపై విధ్యార్ధి పాల్గొన్న విధ్యార్ధులకు వివరించారు. ముందుగా తాను క్యాంపస్ నియామకాల్లోకళాశాల యొక్క సహకారంతో ఆ కంపెనీలో ఉద్యోగం సాధించినట్లు తెలిపారు. ఇందుకు సహకరించిన కళాశాల కెరీర్ గైడెన్స్ అందించిన అధ్యాపకులకు కళాశాల ప్రిన్సిపల్ గారికి తమ కృతజ్ఞతలు కూడ తెలిపారు. ఫార్మసీవిద్యతో ఫార్మ కంపెనీలోనే కాకుండా ఐటీ రంగంలో కూడ ఎంతో మంది ఫార్మసిస్టులు సేవలు అందిస్తున్నారని వారి విధుల్లో చక్కటి ప్రదర్శనతో టీం లీడర్స్ అయినవాళ్లను కూడ వివరిస్తూ హెచ్ఆర్ఎస్ స్థాయికి కూడఎంతోమంది ఎదిగారని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పి.అనిత, డాక్టర్ డి.వాసవిదేవి, డాక్టర్ వి.సర్వరెడ్డి, సహాయాచార్యులైన జీ.వెంకటసౌమ్యశ్రీ, అశోక్ ఈ అవగాహణ సదస్సు నిర్వహించగా ఈ అవగాహన సదస్సులో పాల్గొన్న విధ్యార్ధులకు సందేహాలను కూడ జవాబును వక్త అయిన ఆలమ్నస్ వివరించారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ డి.స్వర్ణలత ఈ పూర్వ విధ్యార్ధిని కల్పించిన అవగాహణ సదస్సును విధ్యార్ధులకు అందించిన స్ఫూర్తికి అభినందించారు.

## కేర్ క్యాంపనియన్ ప్రోగ్రాం శిక్షణ సద్వినియోగం చేసుకోవాలి

రాయచోటి, మార్చి 21, ప్రభాత వార్త :



అన్నమయ్య జిల్లాలో మూడు రోజుల పాటు నిర్వహించే కేర్ క్యాంపనియన్ ప్రోగ్రామ్ (సంరక్షణ సహచర కార్యక్రమం) శిక్షణను సహజ ఆరోగ్య అధికారులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా డిఎంహెచ్ఓ డాక్టర్ కొండయ్య కోరారు. రాయచోటి పట్టణం కె.రామాపురం పట్టణ ఆరోగ్య కేంద్రంలో డిపిఎంఓ డాక్టర్ రియాజ్‌బేగ్, డిఎన్ఎంఓ డాక్టర్ విష్ణువర్ధన్‌రెడ్డిలతో కలిసి ఆయన లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా కొండయ్య మాట్లాడుతూ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ కమిషన్ వారి ఆదేశాల మేరకు జిల్లాలోని ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్‌లలో పని చేస్తున్న సిహెచ్ఓ/ఎంఎల్‌హెచ్‌పి (సహజ ఆరోగ్య అధికారులు) లకు జిల్లాలోని మూడు డివిజన్‌లలో మూడు బ్యాచ్‌ల చొప్పున మొత్తం 9 బ్యాచ్‌లతో కలిపి 375 సిహెచ్ఓలకు సిసిపి (కేర్ క్యాంపనియన్ ప్రోగ్రాం)పైన జిల్లా నుండి ఎంపిక చేయబడిన వైద్యులు విజయవాడలో శిక్షణ పొంది ఇక్కడ టిఓటిగా వ్యవహరిస్తూ సిహెచ్ఓలకు శిక్షణ ఇస్తారన్నారు. ఈ కార్యక్రమంలో టిఓటి జవహర్ బాబు, రాయచోటి డివిజన్‌లోని వివిధ పిహెచ్‌సిలలో పిహెచ్ఓలు హాజరైయ్యారు.

## నారా భువనేశ్వరి కి ఘన స్వాగతం.ఎమ్మెల్యే విజయమ్మ,రితీష్ రెడ్డి

అట్లూరు, మార్చి 21,ప్రభాతవార్త:



మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరి నిజం గెలవాలి కార్యక్రమంలో భాగంగా రోడ్డు మార్గాన తిరుమల నుంచి బద్వేల్ నియోజ కవర్గంలోని అట్లూరు క్రాస్ రోడ్ వద్దకు చేరుకోగానే బద్వేల్ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే విజయమ్మ, తనయుడు రితీష్ రెడ్డి, బద్వేల్ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ జనసేన, బిజెపి, అసెంబ్లీ అభ్యర్థి బొజ్జ రోశన్న, లీల కైవల్య రెడ్డి, పోతిరెడ్డి, రెడ్డయ్య పుష్ప గుచ్చం ఇచ్చి ఘన స్వాగతం పలికారు.

## వెంటనే మెస్, కాస్మొటిక్

## ఛార్జీలను విడుదల చేయాలి

కడప ఎడ్యుకేషన్, మార్చి 21, ప్రభాతవార్త:

ప్రభుత్వ వసతి గృహాలలో చదువుతున్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సంక్షేమ వసతి గృహ విద్యార్థులకు పెండింగ్‌లో ఉన్న మెస్, కాస్మొటిక్స్ ఛార్జీలను తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయాలని ఏఐఎస్‌బీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జయవర్ధన్, ప్రగతి శీల విద్యార్థి సంఘం రాష్ట్ర కార్యదర్శి సుబ్బరాయుడు, ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు అంకన్నలు డిమాండ్ చేశారు. వసతి గృహ విద్యార్థులకు పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్, కాస్మొటిక్స్ ఛార్జీలను పెంచి ప్రభుత్వ వసతి గృహ విద్యార్థులకు సన్న బియ్యం సరఫరా చేస్తామని మెనూలో మార్పు చేసి పౌష్టికాహారాన్ని అందిస్తామని ప్రతి నెల కాస్మొటిక్ ఛార్జీలు మంజూరు చేస్తామని సీఎం గత ఎన్నికల ప్రచారంలో తెలిపారని తక్షణమే విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ జిల్లా కార్యదర్శి శ్రీనాథ్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రచారంలో దూకుడు పెంచిన

## నల్లారి తనూజారెడ్డి



కలికిరి, మార్చి 21, ప్రభాతవార్త:

తెదేపా ఎమ్మెల్యే అభ్యర్థి నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి సతీమణి నల్లారి తనూజారెడ్డి ఎన్నికల ప్రచారంలో దూకుడు పెంచారు. ఈ సందర్భంగా కలికిరి పంచాయతీలోని గిరిజనకాలనీ, రామనగర్ కాలనీ, బట్‌రెడ్డి గారిపల్లె గ్రామాల్లో నల్లారితనూజారెడ్డిఎన్నికలప్రచారం నిర్వహించారు. ఈకార్యక్రమంలోకలికిరి పంచాయతీ సర్పంచ్ ఆర్.ప్రతాప్‌కుమార్‌రెడ్డి కలికిరి మండలం టీడీపీ అధ్యక్షుడునిజాముద్దీన్‌ఉపాధ్యక్షులు రెడ్డప్ప రెడ్డి, సీనియర్ నాయకులు సహదేవరెడ్డి, నాయకులు శ్రీమన్నారాయణరెడ్డి, పలువురు మహిళా కార్యకర్తలు, నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

## ఇంజనీరింగ్

## విధ్యార్థిని ఆత్మహత్య



ప్రొద్దుటూరు అర్బన్, మార్చి 21, ప్రభాతవార్త:

కడప జిల్లా ప్రొద్దుటూరులోని ఒక ప్రైవేటు ఇంజనీరింగ్ కళాశాలలో నవ్య అనే సీఎస్ఇ మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థిని హాస్టల్ గదిలో ఫ్యానుకు ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. గురువారం సాయంత్రం హాస్టల్ గదిలో ఎవరూ లేని సమయంలో నవ్య ఆత్మహత్యకు పాల్పడి మృతిచెందింది. తోటి విద్యార్థులు తలుపు కొడుతున్న తీయకపోవడంతో కిటికి నుంచి చూడగా నవ్యఫ్యాన్‌కు వేలాడుతూ కనిపించింది. విద్యార్థిని నవ్య స్వస్థలం అనంతపురం జిల్లా గుంతకల్లు పట్టణం. పోలీసులు కేసు నమోదు చేసుకొని విద్యార్థినిమృతికి గల కారణాలను విచారిస్తున్నారు.

## వైభవంగా నాగాంజనేయ

## స్వామి విగ్రహ ప్రతిష్ట

కలికిరి, ప్రభాతవార్త:

మండలంలోని మర్రికుంటపల్లె పంచాయతీ బోడిరెడ్డిగారిపల్లె గ్రామంలో బుధవారం నాగాంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ట అత్యంత వైభవంగా జరిగింది. గ్రామంలోని పెద్దలు రవీంద్రనాథ్‌రెడ్డి, జయకుమార్‌రెడ్డి, మదనమోహన్‌రెడ్డి, పాలకొండారెడ్డి, పలువురు గ్రామస్థులు దాతల సహకారంతో సుమారు రూ.8లక్షల వ్యయంతో ఆలయాన్ని నిర్మించి బుధవారం నాగాంజనేయస్వామి విగ్రహ ప్రతిష్టను చేయించారు.

## అగ్ని ప్రమాదాల నివారణపై

## విద్యార్థులకు అవగాహన కలిగి ఉండాలి - ఫైర్ ఆఫీసర్

రాయచోటిటౌన్, మార్చి 21, ప్రభాత వార్త :





విద్యార్థులు అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన కలిగి ఉండాలని అగ్నిమాపక అధికారి వెంకట్రామిరెడ్డి అన్నారు. రాయచోటి పట్టణంలోని బోస్ నగర్‌లోని నారాయణ పాఠశాలలో గురువారం అగ్ని ప్రమాదాలపై విద్యార్థులకు వారి సిబ్బందితో కలిసి ప్రత్యక్షంగా అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రమాదం సంభవిం చినప్పుడు ఇంట్లో గ్యాస్ సిలిండర్ లీకై మంటలు వ్యాపించినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. . ఈ కార్యక్రమంలో ఎఓ నరసింహులు, అకడమిక్ డీన్ యువరాజ్, వైస్ ప్రిన్సిపల్ సుగుణవేణి, నందిని, అకడమిక్ కో ఆర్డినేటర్స్ సంపత్, జెరూస, భానుశ్రీ, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఓటు హక్కును సద్వినియోగం చేసుకోండి

లక్కిరెడ్డిపల్లె, మార్చి 21.ప్రభీతవార్త:



ప్రతి పౌరుడు తమ ఓటు హక్కును స్వేచ్ఛగా సద్వినియోగం చేసుకోవాలని నియోజకవర్గన్యాడల్ ఆఫీసర్ కుమార స్వామి పేర్కొన్నారు. ఓటర్ల పై అవగాహన కార్యక్రమంలో గురువారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం నుంచి ర్యాలీ నిర్వహించి మూడురోడ్లకోడలిలోమానవహారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వీఆర్వోలు ఎంకోజి పుష్పరాజు ఓటర్లు మహిళలు తదితరులు పాల్గొన్నారు మహిళా సంఘాలు పాల్గొన్నారు.

## టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మండలంలో సుడిగాలి పర్యటన



రామాపురం, మార్చి 21, ప్రభాతవార్త:

మండలంలోని రాచపల్లి, చిట్లూరు, కల్పనాయునిచెరువుగ్రామాల్లో గురువారం రాయచోటి టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆయన కుమారుడు నిచ్చల్ నాగిరెడ్డిలు సుడిగాలి పర్యటన నిర్వహి ంచారు. ఈ సందర్భంగా రాచపల్లి పంచాయతీలోని నాయుని వారిపల్లె, గంగనేరు క్వాటర్స్, వడ్డేపల్లి, బాల్‌రెడ్డిగారిపల్లె, చిట్లూరు పంచాయతీలోని చెరువుము ందరపల్లె, ముసల్‌రెడ్డిగారిపల్లె కల్పనాయుని చెరువు పంచాయతీలోని అగ్రహారం హరిజనవాడ గ్రామాల్లో ఆయన పర్యటించి టీడీపీ కార్యకర్తలతో ముఖాముఖీ సమావేశం నిర్వహించారు. తాను రాయచోటి నియోజకవర్గం టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్నారని తనను గెలిపించాలని టీడీపీ నాయకులను కార్యకర్తలను ఆయన కోరారు. ప్రతి కార్యకర్త ఇంటింటికి వెళ్లి ప్రజలను తెదేపాను గెలిపించాలని కోరాలన్నారు. గ్రామాల్లో ఆయనకు ప్రజల నుంచి అపూర్వ స్పందన లభించింది. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 41వ వార్డులో వైసీపీ ఎన్నికల ప్రచారం

ప్రొద్దుటూరు, మార్చి 21, ప్రభాతవార్త:



ప్రొద్దుటూరు పురపాలక సంఘం పరిధిలోని 41వ వార్డులో కౌన్సిలర్ గంజికుంట రామసుబ్బమ్మ, వైసీపీ నాయకులు గంజికుంట డీలర్ రామాంజనేయులు ఆధ్వర్యంలో గురువారంనిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి సతీమణి రాచమల్లు రమాదేవి, కుమారుడు రాచమల్లు రాఘవేంద్రారెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ భీమునిపల్లె లక్ష్మిదేవి, వైస్ చైర్మెన్ పాతకోట బంగారుమునిరెడ్డిలు పాల్గొన్నారు. ఈ సంధర్భంగా వారు ప్రతి గడపకు వెళ్లి వైయస్సార్ కాంగ్రేస్ పార్టీ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను వాటి లబ్ది వివరాలను ప్రజలకు వివరిస్తూ రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో ఫ్యాన్‌గుర్తుకు ఓటు వేసి వైయస్సార్ కాంగ్రేస్ పార్టీని అఖండ మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. ఈ సంధర్భంగా మున్సిపల్ వైస్ చైర్మెన్ పాతకోట బంగారు మునిరెడ్డి మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసినసంక్షేమ పథకాల వల్ల ప్రతి కుటుంబం సంతృప్తి వ్యక్తం చేస్తున్నాయని తిరిగి రాబోయే ఎన్నికలలో వైసీపీని గెలిపించుకుంటామని చెప్పడం సంతోషకరమన్నారు. ఈ సమావేశంలో వైసీసీ యువ నాయకుడు రాచమల్లురాఘవేంద్రారెడ్డి, కౌన్సిలర్ గంజికుంట రామసుబ్బమ్మ, వైసీపీ నాయకులు గంజికుంట డీలర్ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## వరద సమక్షంలో వైసీపీ నుండి 200మంది టీడీపీలో చేరిక

ప్రొద్దుటూరు, మార్చి 21, ప్రభాతవార్త:



ప్రొద్దుటూరు మున్సిపాలిటీ పరిధిలోని 9వ వార్డు మైనార్టీ నాయకుడు గఫార్ ఆధ్వర్యంలో రాజుపాళెం మండలం తెదేపా మాజీ అధ్యక్షుడు ధనిరెడ్డి రామచంద్రారెడ్డి సహకారంతో టిడిపిఎమ్మెల్యే అభ్యర్థి నంద్యాల వరదరాజుల రెడ్డి సమక్షంలో వైకాపాలో వార్డు ఇంచార్జ్‌గా పనిచేసిన రఫీక్ వారి కుటుంబ సభ్యులతో పాటు 200మంది కార్యకర్తలు గురువారం టీడీపీలో చేరారు. ఈ సంధర్భంగా వారందరికిపార్టీ కండువాలు వేసి వరద ఆహ్వానించారు. ప్రొద్దుటూరులో అభివృద్ధి జరగాలన్న శాంతి భద్రతలు ఉండాలన్న వరదరాజుల రెడ్డి గారే ఎమ్మెల్యేగాఉండాలని వార్డులో కష్టపడి పనిచేసి ఎమ్మెల్యేగా పెద్దాయనను గెలిపించుకుంటామని చెప్పారు. వార్డులో తేదేపాలో చేరిన ప్రధాన నాయకులు షఫీ, బాబా, పండు, జాకీర్ హుస్సేన్, షరీఫ్, సుబహాన్, మస్తాన్, షఫీ,సతీష్, ఉసేనయ్య, సాదిక్, నూర్‌బాష తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మెన్ ఆసం రఘురామిరెడ్డి, మాజీ ఎంపీపీ నంద్యాల రాఘవరెడ్డి, రాజుపాళెం మాజీ జడ్పీటీసీ తోట మహేశ్వర్ రెడ్డి, స్థానిక మాజీ కౌన్సిలర్ టప్పా మహబూబ్ బాష, జనసేన నాయకులు సుంకర మురళీ తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుంచి గంగ జాతర ఉత్సవాలు

**దువ్వూరు, మార్చి 21, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన దువ్వూరులో వెలిసి ఉన్న శ్రీ గంగమ్మ, మాతమ్మ జాతర ఉత్సవాలు శుక్రవారం నుండి నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. గంగ జాతర ఉత్సవాలలో భాగంగా శుక్రవారంగ్రామ దేవతలకు పూజలు, అలాగే అమ్మవారికి పూజా కార్యక్రమాలు, నైవేద్యం, రాత్రికి పెద్దిరాజు కథ, శనివారం పొంగు పాలయాగము, గంగా వేశము, గంగా కాటమరాజు కథ పూజ కార్యక్రమాలు నిర్వహిస్తారు. ఆదివారంజాతర ఉత్సవాలలో భాగంగా గ్రామం నుండి గ్రామ బోనాల ఊరేగింపు పాలేటి యాగం, ఆవుల పబ్బము తదితర కార్యక్రమాలు ఉంటాయని నిర్వాహకులు తెలిపారు. 3రోజుల జరిగే ఈ గంగ జాతరకు ప్రజలందరు పాల్గొనాలని కోరారు.



## గుడి స్థలం

## ఆక్రమించారని ఫిర్యాదు

మండల పరిధిలోని దలవాయిపల్లి గ్రామంలో రాముల వారి ఉత్సవాలు నిర్వహించే గ్రామకంఠం స్థలమును ఆక్రమించారని దళవాయిపల్లె గ్రామ ప్రజలు పుల్లంపేట తాహసీల్దార్ కు వినతి పత్రం సమర్పించారు ఎన్నో సంవత్సరాలుగా గ్రామంలోని రాములవారి గుడికి సంబంధించిన స్థలంలో దళావాయిపల్లెకి చెందిన కొందరు కంచని ఏర్పాటు చేశారని వెంటనే సంబంధిత స్థలానికి సంబంధించిన కంచను తొలగించాలని గ్రామస్తులు కోరగా ఆక్రమించిన వారు దౌర్జన్యం చేస్తున్నారనొ వెంటనే కంచెను తొలగించి రాములవారి గుడికి సంబంధించిన గ్రామకంఠ భూమిని కాపాడాలని కసిరెడ్డి రామసుబ్బారెడ్డి మల్లు రాజారెడ్డి ఎర్రబాపు సంజీవరెడ్డి సిద్దారెడ్డి తదితరులు వినతి పత్రంలో పేర్కొన్నారు.

## ఓటింగ్‌పై అవగాహన కల్పించిన

## సచివాలయ సిబ్బంది

రామాపురం, మార్చి 21, ప్రభాతవార్త:

2024 సార్వత్రిక ఎన్నికల్లో ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సరస్వతిపల్లి పంచాయతీ సెక్రటరీ సంజీవరెడ్డి ఆధ్వర్యంలో గురువారం గ్రామ పంచాయతీలో ఓటర్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 18 సంవత్సరాల నిండిన ప్రతి పౌరునికి భారత రాజ్యాంగం కల్పించిన హక్కు. ఓటు హక్కు విలువను ప్రతి పౌరుడు తన హక్కును విధిగా వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో హేమలత, మురళీధర్, మౌనిక, గ్రామస్థులు పాల్గొన్నారు.

## మురికి నీటితో నిరసన..

ఓబులవారిపల్లె, మార్చి 21, ప్రభాతవార్త:

ఓబులవారిపల్లె మండలం భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ ఓబులవారిపల్లె మండల కార్యదర్శి చింతలపూరి నాగమ్మ ఆధ్వర్యంలో గురువారం ఉదయం 10 గంటలకు మురికి నీటి బాటిల్ పట్టుకొని నిరసన కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి సీపీఐ రైల్వేకోడూరు నియోజకవర్గ కార్యదర్శి జ్యోతి చిన్నయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా జ్యోతి చిన్నయ్య మాట్లాడుతూ గత కొంత కాలంగా ఓబులవారిపల్లి మండలం, గోవిందపల్లి పంచాయతీలో కొత్తమంగంపేటకు సంబంధించిన డ్రైనేజీ వాటరు గోవిందమ్మకుంటలో కలవడంతో కలుషితమై అదే నీరు గోవిందపల్లి ప్రజలు తాగి వివిధ రకాలైన క్యాన్సర్ డెంగీ, మలేరియా, గుండెజబ్బులు, కిడ్నీ సమస్యలు ఇలా అనేక జబ్బులు వచ్చి ఇబ్బందులపాలైన అధిక శాతం 30 సంవత్సరాలకే మంచాన పడి ఇబ్బందులకు గురి అవుతున్నారని భారత కమ్యూనిస్టు పార్టీ రైల్వేకోడూరు సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి జ్యోతి చిన్నయ్యలు ఏపీఎండీసీ సంస్థ ఎండీ దృష్టికి తీసుకెళ్లినా ప్రయోజనం లేకుండా పోతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సంబంధిత సమస్యలు పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమలో డీహెచ్‌పీఎస్ రైల్వేకోడూరు ఏరియా అధ్యక్షులు మోడీ శివయ్య, సీపీఐ నాయకులు వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా

## ఐక్యతా సమావేశం



కడప వైద్యవిభాగం, మార్చి 21, ప్రభాతవార్త:

విజయవాడలో బాలోత్సవ భవన్‌లో భారత రాజ్యాంగ పరిరక్షణ వేదిక ఆధ్వర్యంలో ఐక్యతా సమావేశం జరిగింది. ఈ సమావేశానికి మాజీ మంత్రి వడ్డే శోభనాద్రీశ్వర రావు అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు వై.ఎస్.షర్మిలారెడ్డి, తులసిరెడ్డి, సీపీఐ నాయకులు రామకృష్ణ, సీపీఎం నాయకులు శ్రీనివాసరావు, గఫూర్, పరిరక్షణ వేదిక నాయకులు విజయరావు, ప్రత్యేక హోదా సాధన సమితి నాయకులు చలసాని శ్రీనివాస్, జైభారత్ అధ్యక్షులు జేడీ లక్ష్మీనారాయణ, ఆమ్ ఆద్మీ పార్టీ, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు. రాబోయే ఎన్నికల్లో బిజేపీని, ఆ పార్టీలో ప్రత్యక్షంగా పరోక్షంగా పొత్తు పెట్టుకున్న పార్టీలను ఓడించడమే ధ్యేయంగా పని చేయాలని సమావేశంలో పేర్కొన్నారు.

# టిడిపిచే పట్టణంలో బైక్‌ర్యాలీ

మదనపల్లె, మార్చి 21 ప్రభాతవార్త :



తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో గురువారం పట్టణంలో బైక్‌ర్యాలీ నిర్వహించారు. చీకలుబైలు సర్పంచ్ ప్రభాకర్ ఆధ్వర్యంలో గ్రామం నుంచి పెద్దఎత్తున ర్యాలీ నిర్వహించారు. జనసేన టిడిపి, బిజెపి ఉమ్మడి అభ్యర్థి షాజహాన్‌బాషాను గెలిపించాలంటూ ర్యాలీ చేపట్టారు. పట్టణంలో జరిగిన ర్యాలీలో ఎమ్మెల్యే అభ్యర్థి పాల్గొని మాట్లాడారు. వచ్చే ఎన్నికల్లో టిడిపిని గెలిపించి ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడును ఎన్నుకోవాలన్నారు. టిడిపి అధికారంలోకి వస్తేనే రాష్ట్రం అన్ని విధాల అభివృద్ధి చెందుతుందన్నారు. బైక్‌ర్యాలీలో పెద్దఎత్తున కార్యకర్తలు పాల్గొనడంతో కార్యకర్తల్లో ఉత్సాహం నెలకొంది. ఈ కార్యక్రమంలో నాయకులు ఎస్ఎ.మస్తాన్, నాదేళ్ళ విద్యాసాగర్, జేసిబి ఈశ్వర్‌నాయుడు, మధుసూదన్‌రెడ్డి, జయరామ్, లతీఫ్, డ్యాన్స్ రెడ్డప్ప, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా లక్ష్మినరసింహస్వామి కల్యాణం

## - విబిఎస్ఆర్ ట్రాన్స్‌పోర్ట్ యజమాని సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో అన్నదానం



పులివెందుల, మార్చి 21, ప్రభాతవార్త : పులివెందుల నియోజకవర్గంలోని తొండూరు సమీపంలో ఉన్న శ్రీనవనారసింహ సహిత లక్ష్మి నరసింహస్వామి చతుర్థ వార్షికోత్సవ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా రాజగోపుర శిఖర కలశ ప్రతిష్ఠ మహోత్సవం సందర్భంగా ఆలయ అర్చకులు రమణయ్యశాస్త్రి ఆధ్వర్యంలో వేకువజామునే రాజగోపుర శిఖర కలశ ప్రతిష్ఠ మహోత్సవాన్ని శ్రీలక్ష్మినరసింహస్వామి కల్యాణ మహోత్సవాన్నిఅంగరంగవైభవంగా నిర్వహించారు. స్వామివారికల్యాణం నీరజ మంత్రపుష్ప తీర్థప్రసాద కార్యక్రమాలుజరిపారు. భూమిరెడ్డివెంకట నారాయణమ్మ, స్వర్గీయ భూమిరెడ్డి వెంకటరెడ్డి కుమారులు బి.వి.చంద్ర బాబురెడ్డి, బి.వి.నారాయణమ్మ, బి.వి.సుబ్బారెడ్డి, బి.వి.ప్రవీల, బి.వి.లక్ష్మిరెడ్డి, బి.వి.లత, బి.వి.మదన్‌మోహన్‌రెడ్డి, బి.వి.మహాలక్ష్మి, బి.వి.ప్రహ్లాదరెడ్డి, బి.వి.లత, బి.వి.కిరణ్‌రెడ్డి, బి.వి.మమత ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమాన్నిఘనంగానిర్వహించారు. అంతకు



ముందు స్వామి కల్యాణాన్ని తిలకించేందుకు భక్తులు పెద్దసంఖ్యలో హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ఆలయ కమిటి సభ్యులు పాల్గొన్నారు.

# ఒక్క అవకాశం ఇవ్వండి అభివద్దిని పరుగులు పెట్టిస్తా

## హారతులతో స్వాగతం పలికిన మహిళలు

## తెదేపా కార్యాలయం ప్రారంభించిన జాతీయనేత నల్లారి కిశోర్‌కుమార్ రెడ్డి రాకతో దద్దరిల్లిన గండబోయినపల్లె



పీలేరు, మార్చి 21 ప్రభాతవార్త:

నియోజకవర్గంలోని వాల్మీకిపురం ఒక్కసారి అవకాశం ఇవ్వండి గ్రామగ్రా మాన అభివద్దిని పరుగులు పెట్టిస్తా అంటూ తెదేపా జాతీయనేత నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని గండబోయినపల్లె మెయిన్ రోడ్డులో తెదేపా కార్యాలయం ప్రారంభించి కోలాటాలు, చెక్క భజనలు, బ్యాండ్ మేళాలు బాజా భజంత్రీలతో భారీ కేకు కట్‌చేశారు. అనంతరం గజమాలతో ఆయనకు తెదేపా శ్రేణులు ఘన స్వాగతం పలికారు. ఎత్తావాండ్లపల్లె హరిజనవాడ, బీదవాండ్లపల్లె, గండబోయినపల్లె, దిగువ,ఎగువ మేకలవాండ్లపల్లె, కొత్తవాండ్లపల్లె, సాటవంక, ఇట్లంవారిపల్లె, కొత్త కురవపల్లె, కంభంవారిపల్లెలలో బాబుషూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమం కొనసాగించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రాన్ని అప్పులతో కాకుండా అభివద్ది చేసి పెట్టుబడులు రప్పించి ఉద్యోగాలు తెప్పించి ఆదాయాన్ని సష్టించి ఆ ఆదాయంతోనే సంక్షేమ పథకాలు అందించడమే తెదేపా లక్ష్యమన్నారు. మూడు రాజధానుల పేరుతో రాష్ట్ర ప్రజలను నట్టేట ముంచారు. మూడు రాజదానులన్న ముచ్చటే కానీ ఒక్క ఇటుక అయినా పేర్చింది లేదన్నారు. తెదేపా,జనసేన అధికారంలోకి రాగానే తల్లికి వందనం ద్వారా కుటుంబంలోని పాఠశాలకు పంపుతున్న ప్రతి విద్యార్థిని సంవత్సరానికి రూ.15వేలు ఇస్తుందని, దీపం పథకం కింద ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తామన్నారు. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణంతో పాటు యువతకు 20లక్షల ఉద్యోగాలు, నిరుద్యోగులకు ఉద్యోగాలు వచ్చేంత వరకు యువగళం నిధి కింద నెలకు రూ.3వేలు ఇస్తూ అన్ని విధాలుగా ఆదుకోవడం జరుగుతుందన్నారు. గ్రామ గ్రామానికి రక్షితనీటి పథకం ద్వారా శుద్ధి చేసిన కుళాయి నీటిని అమలు చేస్తాము, పేద సామాన్య మద్యతరగతి కుటుంబాలను సంపన్నులను చేసే బాధ్యత తెదేపా తీసుకుంటుందన్నారు. ఈకార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ నిరంజన్‌రెడ్డి, రాష్ట్ర రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షులు పులి సత్యనారాయణరెడ్డి, మండల అధ్యక్షులు మల్లికార్జునరెడ్డి, మాజీ సర్పంచి రాజేంద్రాచారి, మార్కెట్ కమిటీ మాజీ వైస్ ఛైర్మన్ చంద్రమౌళి, శేషాద్రి, కష్ణారెడ్డి, రమేష్, రమణారెడ్డి, గాంధీపేట రమణ, పీవి నారాయణ, చంద్రారెడ్డి, డిష్ బ్రదర్సు, సయ్యద్‌బాషా, రామకష్ణ, ఆనంద్, కెవి.రెడ్డి , శ్రీధర్‌రెడ్డి తదదితరులు పాల్గొన్నారు.

# పెరిగిన ఉష్ణోగ్రతలు

## ప్రజలకు సేదదీరుస్తున్న చల్లని పానియాలు



మదనపల్లె, ప్రభాతవార్త :

ఈ ఏడాది మార్చినెల వచ్చీరాగానే ప్రజలకు వేసవితాపం మొదలైంది... ఎండలు మండుతున్నాయి. ప్రజలు ఎండతాపం తీర్చుకునేందుకు చల్లని పానియాలపై దృష్టి సారించారు. శీతల పానియాలైన కొబ్బరిబొండాలు, మజ్జిగ,కూల్‌డ్రింక్‌లకుగిరాకీ పెరిగింది. కూల్‌డ్రింక్స్ అమ్మే షాపులు కూడా కాస్త రద్దీగా కనపడుతోంది. ఇదే అదునుగా భావించిన దుకాణ దారులు ఒకేసారి ధరలు పెంచేశారు. కొబ్బరి బొండాలు తోపుడుబండ్లపై అమ్ముతుంటారు. స్థానిక పిహెచ్‌సి వద్ద బండ్లపై కొబ్బరి బొండాలు లభిస్తాయి. అయితే ఒకొక్క కొబ్బరి బొండం ధర రూ.30నుంచి 35రుపాయల మేరా అమ్ముతున్నారు. దుకాణ దారులు కూల్‌డ్రింక్స్ ధరలు గత నెలలో కంటే ఈనెలలో అధిక రేట్లు పెంచుదల చేశారు. పుచ్చకాయలు గత ఏడాది కిలో రూ.10చొప్పున అమ్మకాలు జరిపితే ఈ ఏడాది కిలో రూ.20లు పులకుతోంది. ఈ లెక్కన ఒకొక్క పుచ్చకాయ పెద్దవి రూ.90 నుంచి 100ల మేరా వెచ్చించాల్సి వస్తోంది. అయినప్పటికీ పుచ్చకాయలపై ఇష్టంతో ప్రజలు చల్లదనాన్ని కొరుకొంటు ఎగబడి తింటున్నారు. పుచ్చకాయముక్కఒకొక్కటి రూ.15లు చొప్పున అమ్ముతున్నారు. ఇదిలా ఉంటే సాయంత్రం సమయానికి వాతావరణంలో మార్పులు చోటు చేసుకోవడంతో చల్లదనంతో ప్రజలు కొంత సేదతీరుతున్నారు. ఏదైనప్పటికి ప్రజలు అవసరాలను గుర్తించిన కూల్‌డ్రింక్స్ యజమానులు అధిక ధరలకు అమ్మి ప్రజల జేబులను ఖాళీ చేస్తున్నారు. ప్రజలకు ఎండతాపం తీర్చుకోవాలంటే కొబ్బరిబొండాలు, మజ్జిగ, కూల్‌డ్రింక్స్, లస్సీలు, నన్నారీలు వాడక తప్పడం లేదు.





# యాలి వాహనంపై భక్తులకు దర్శనమిచ్చిన శ్రీవారు

బద్వేలు అర్బన్ , మార్చి 21 ప్రభాతవార్త : బద్వేలు మండల పరిధిలోని లక్ష్మిపాళెం గ్రామంలో వెలసిన శ్రీ ప్రసన్న వేంకటేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా గురువారం ఈవో శివయ్య, ట్రస్ట్‌బోర్డు ఛైర్మన్ మెంటా అశోక్‌కుమార్ ఆధ్వర్యంలో వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య స్వామివారికి వివిధ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారి యాలి వాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. భక్తులు అడుగడుగునా స్వామివారికి కాయ కర్పూరం సమర్పించుకుని తమ భక్తిని చాటుకున్నారు. ఆలయానికి వచ్చిన భక్తులకు తీర్థ,ప్రసాదాలు అందించారు. ఈకార్యక్రమంలో ఆలయ కమిటి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# ఈనెల 24న ఘనంగా బంజారా హోలీ..



కడప కార్పొరేషన్, మార్చి 21, ప్రభాతవార్త: దేశవ్యాప్తంగా జరుపుకునే హోలీ పండగను బంజారాలు సాంప్రదాయ ప్రకారం సాంస్కృతిక కార్యక్రమాలతో ప్రతి ఏటా జరుపుకునే విధంగా ఈ సంవత్సరం కూడా కడప జిల్లాలో హోలీ పండగ నిర్వహిస్తామనిహోలీనిర్వాహకులుడా.ఐ. శివానాయక్ , వేణు గోపాల్ నాయక్, వెంకట స్వామి నాయక్‌లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హోలీ పోస్టరును ఆవిష్కరణ చేసి వారిలో జిల్లా గిరిజన శాఖాధికారి నాగభూషణం, ఆఫీస్ సూపరింటెండెంట్ సురేష్; అర్జున్ నాయక్, బీడీ నాయక్, కృష్ణ నాయక్, పీరూ నాయక్‌లు ఉన్నారు.

# ముక్కాకస్తూరి ఆధ్వర్యంలో

## నారా భువనేశ్వరికి ఘన స్వాగతం

:రైల్వేకోడూరు,అర్బన్,మార్చి 21:

టిడిపి జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరి కి రైల్వే కోడూరు టిడిపి ఇంచార్జ్ ముక్కా రూపానంద రెడ్డి సీనియర్ నాయకులు కస్తూరి విశ్వనాద నాయుడు ఆధ్వర్యంలో కార్యకర్తలు,అభిమానులు ఘనస్వాగతం పలికారు.నిజం గెలవాలి కార్యక్రమంలో భాగంగా బద్వేల్ పర్యటనకు వెళ్తున్న భువనేశ్వరి కార్యకర్తలు అడుగడుగున బ్రహ్మరథం పట్టారు.ముఖ్యంగా నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టు చేసిన సందర్భంలో రైల్వేకోడూరు లో పార్టీ కార్యకర్తలు మహిళలు 53 రోజులు దీక్షలు చేసి తమ అభిమానాన్ని చాటుకున్నారని,పార్టీకి అండగా నిలిచిన ప్రతి కార్యకర్తలకు,అభిమానులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో టిడిపి విజయం కోసం ప్రతి కార్యకర్త అండగా ఉండాలని పిలుపునిచ్చారు.దుర్మార్గ పాలనపై అంతిమ విజయం టిడిపిదే అని ఆమె తెలిపారు.ఈ కార్యక్రమంలో పార్లమెంటరీ ఇంచార్జ్ జగన్మోహన్ రాజు,ప్రముఖ పారిశ్రామికవేత్త విశ్వేశ్వర్ నాయుడు,కోడూరు మండల అధ్మక్షుడు కొమ్మ శివ,ఓబులవారిపల్లె మండల మాజీ అధ్యక్షుడు వెంకటేశ్వరరాజు,చిట్వేల్ మాజీ మండల అధ్యక్షుడు కేకే చౌదరి,మాజీ మార్కెట్ చైర్మన్ సంగరాజు రవి రాజు,శేఖర్ రాజు,మధుసూదన్ రాజు మరియు పార్టీ సీనియర్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# వైఎస్ కుటుంబానికే ఆర్యవైశ్యుల మద్దతు

పులివెందుల టౌన్, మార్చి 21, ప్రభాతవార్త

వైఎస్ కుటుంబం వెంటే తాము నడుస్తామని, వచ్చే ఎన్నికల్లో వైఎస్ కుటుంబానికే తాము మద్దతు ఇస్తామని పులివెందుల ఆర్యవైశ్యులు ముక్తకంఠంతో తెలిపారు. పులివెందులలోని వైఎస్ఆర్ ఆడిటోరియంలో గురువారం సాయంత్రం ఆర్యవైశ్యులు ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పులివెందుల మున్సిపల్ ఇన్‌ఛార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత ఎన్నికల్లో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, వైఎస్ అవినాష్‌రెడ్డిలను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు కొత్త రవికుమార్ శ్రేష్ఠి, అనుబంధ సంఘాల సభ్యులు మాట్లాడుతూ కొన్ని దశాబ్దాలుగా తాము వైఎస్ కుటుంబానికే మద్దతు ఇస్తున్నామని, ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ వరప్రసాద్, హాల్ గంగాధర్‌రెడ్డి, ఆర్యవైశ్యులు పాల్గొన్నారు.

# విధ్యార్థులు శాస్త్రీయ దృక్పథంతో

# ప్రశ్నించేతత్వం అలవర్చుకోవాలి

ప్రొద్దుటూరు అర్బన్, మార్చి 21, ప్రభాతవార్త:

స్థానిక రాణి తిరుమల దేవి డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ అఖిల భారత విధ్యార్థి సమాఖ్య ప్రొద్దుటూరు పటట్ణ సమితి ఆధ్వర్యంలో విద్యార్థి చైతన్య సదస్సులు ఏర్పాటుచేశారు. ఈ సదస్సుకు ముఖ్య అతిధిగా జనవిజ్ఞాణ వేదిక వ్యవస్థాపకులు డాక్టర్ బ్రహ్మరెడ్డి హాజరై వ్యక్తిత్వ వికాసం హక్కులు, బాధ్యతలు అనే అంశంపై విధ్యార్థులతో మాట్లాడారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ విధ్యార్థిదశ నుండే శాస్త్రీయ దృక్ఫధం అలవర్చుకోవాలని, విద్యలో అనేక అంశాలపైన కులంకుశమైన చర్చ జరగాలని దానికి విధ్యార్థులే నడుం బిగించాలన్నారు. రక్తదాన శిబిరం ఏర్పాటు: జన విజ్ఞాణ వేదిక వ్యవస్థాపకులు డాక్టర్ బి.బ్రహ్మరెడ్డి, కెవిఆర్ హాస్పిటల్ డాక్టర్ ప్రదీప్ రెడ్డిలు కలిసి రాణి తిరుమల దేవి డిగ్రీ కళాశాలలో రక్తదాన శిబిరం ప్రారంభించారు. ఈ రక్తదాన శిబిరంలో విధ్యార్థిని, విధ్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొని రక్తదానం చేశారు. కళాశాల ప్రిన్సిపల్ చంద్రశేఖర్ రెడ్డి, కరస్పాండెంట్ తరుణేంద్ర శేఖర్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ ఇన్చార్జి ప్రిన్సిపల్ ఎస్.వెంకటేశ్వర్ రెడ్డి, అధ్యాపకులు,అధ్యాపకేతర బృందం, బ్లడ్ బ్యాంక్ మహేష్, ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు వలరాజు, జేవివి నాయకులు ఏవి రమణయ్య, శ్రీరాములు, రాంబాబు, మంజూరు బాష, చంద్రశేఖర్ రావు, విరసం వరలక్ష్మి, కవి ఎస్పీ మహమూద్,పల్లవోలు రమణ, మెజీషియన్ హరేరామ్, జయ చంద్రారెడ్డిలు పాల్గొన్నారు.





# నిజం గెలవాలి సభలో చిట్వేలి టీడీపీ శ్రేణులు

## - భువనేశ్వరి రాక పార్టీలో నూతన ఉత్తేజం కాకర్ల నాగార్జున

చిట్వేలి, మార్చి 21, ప్రభాతవార్త:

అన్యాయం నశించాలి నిజం గెలవాలి అన్న నినాదంతో టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు సతీమణి భువనేశ్వరి తలపెట్టిన సంకల్ప యాత్రకు జిల్లా వ్యాప్తంగా ప్రజలు నిరాజనం పలికారు. ఈ క్రమంలో భాగంగా రైల్వేకోడూరు టీడీపీ ఇన్‌ఛార్జి ముక్కా రూపానందరెడ్డి పిలుపు మేరకు గురువారం ముక్కవారిపల్లెకు విచ్చేసిన నారా భువనేశ్వరికి నియోజకవర్గ టీడీపీ జనసేన నాయకులు స్వాగతం పలికారు. చిట్వేలి నుంచి యువ నాయకులు కాకర్ల నాగార్జున ఆధ్వర్యంలో నాయకులు, మహిళలు పెద్దఎత్తున సభకు హాజరై తమ అభిమానాన్ని చాటారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రామాంజనేయులు నాయుడు, లారీ సుబ్బరాయుడు,మాచిన రవీంద్రనాయుడు, కాకర్ల సుబ్బరాయుడు, మాచిన రవీంద్రనాయుడు, కాకర్ల కోటేశ్వరరావు, రాయన సుబ్బరాయుడు, కాటూరి నరసింహులు, మన్నూరు వెంకటేశ్వర్లు పెద్దఎత్తున మహిళలు పాల్గొన్నారు.

